క్లుప్తంగా

భట్టిని కలిసిన 'లింగాల'

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బీఆర్ అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ హైదరాబాద్‌లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

రాజారాంపేట సొసైటీ అధ్యక్షుడిగా బాలాజీ



బాధ్యతలు స్వీకరిస్తున్న బాలాజీ

నేలకొండపల్లి: మండలంలోని రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా దీరావత్ బాలాజీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల సొసైటీ అధ్యక్షుడు పగిడిపత్తి శ్రీనివాస్ అకాల మృతి చెందగా.. ఉపాధ్యక్షుడిగా విధులు నిర్వర్తిస్తున్న మంగాపురంతండాకు చెందిన బాలాజీకి బాధ్యతలు అప్పగించాలని డీసీఓ ఆదేశాలు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ నాగేశ్వరరావు, పలువురు డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'తప్పు చేస్తే శిక్ష తప్పదు'

ఖమ్మంవన్‌టౌన్: తప్పు చేస్తే ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న పగడాల నాగరాజుని కలిశాక బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందే తప్ప, పార్టీలను చూడదని తెలిపారు. కక్షపూరిత రాజకీయాలు బీఆర్‌ఎస్‌కు అలవాటే అయినా కాంగ్రెస్ ఎన్నడూ చేయదని పేర్కొన్నారు.

రెజొనెన్స్ శ్రీనివాసనగర్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని నగరంలోని శ్రీనివాసనగర్ పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వీ నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేహా ఉజ్వల్ స్పారింగ్ అండర్-14 విభాగంలో ప్రథమ స్థానం సాధించగా.. కటాస్‌అప్పారి నేహా ఉజ్వల్, బుద్ధి యశ్వంత్‌లు ద్వితీయ స్థానాన్ని సాధించుకున్నారన్నారు.

ఉద్యోగాలకు 43 మంది విద్యార్థులు ఎంపిక

ఖమ్మం సహకారనగర్: తమ కళాశాలలో టెక్ మహేంద్ర కంపెనీ ఆధ్వర్యాన నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌లో 43 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, కరస్పాండెంట్ జి.ధాత్రిలు తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొనగా.. 43 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, ఎస్.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, టెక్ మహేంద్ర బాధ్యులు డైలీస్ మార్వింగ్, హెచ్‌ఆర్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గుంటూరు కారం
వినోద	ఫైటర్(హిందీ)
సాయిరాం	నా సామిరంగ
ఆదిత్య	హనుమాన్(హిందీ) సైంధవ్
శ్రీనివాస	కెప్టెన్ మిల్లర్
సుందర్	హనుమాన్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	28	బచ్చలికూర	3
వంకాయ	16		20
బెండకాయ	46	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	66	చుక్కకూర	3
బీర	44		20
దొండ	28	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	90	గోంగూర	2
గోరుచిక్కుడు	50		10
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	58		30
క్యారెట్	26	పుదీన	1
క్యాప్సికం	56		20

-ఖమ్మం వ్యవసాయం

గాంధీ మార్గం అనుసరణీయం

జాతిపిత మహాత్మా గాంధీ మార్గం అనుసరణీయం పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండలాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు సంస్థల ఆధ్వర్యాన బియ్యం, పండ్లు, బ్రెడ్లు పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేశానికి గాంధీ అందించిన సేవలను కొనియాడారు. -సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంవన్‌టౌన్: పార్టీ కార్యాలయంలో నివాలర్పిస్తున్న కాంగ్రెస్ నాయకలు



నేలకొండపల్లి: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న భక్తరామదాసు సొసైటీ ప్రతినిధులు



ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో నివాళులర్పిస్తున్న సంఘం ప్రతినిధులు

బియ్యం, పండ్లు వితరణ..

ఖమ్మంరూరల్/ఖమ్మంగాంధీచౌక్: బాపూజీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఖమ్మంరూరల్ మండలంలోని నాయుడుపేటలో గల జ్యోతి నివాస్ అంధ, మూగ, చెవిటి పిల్లలకు స్తంభాద్రి సేవా సమితీ ఆధ్వర్యాన దైతా పూర్ణచందర్‌రావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు 2 క్వింటాళ్ల బియ్యం, 15 మంచి నూనె పాకెట్లు, పండ్లు పంపిణీ చేయగా.. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనర్సింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రామారావు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బియ్యం, వస్తువులు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

బాధ్యతలు స్వీకరించిన సీఐలు



సీపీ సునీల్‌దత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐలు

ఖమ్మంక్రైం: ఖమ్మం వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ సీఐలు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయా స్టేషన్ల సీఐలుగా ఉదయ్‌కుమార్, బాలకృష్ణ, దోమల రమేశ్ విధుల్లో చేరగా ఉద్యోగులు వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీరితో పాటు ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, సీసీఎస్ సీఐలు భానుప్రకాశ్, కిరణ్, సత్యనారాయణ పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు విధినిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించాలని, బాధితులకు న్యాయం జరిగేలా కేసుల దర్యాప్తు ఉండాలని సీపీ సూచించారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మస్తాన్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 3న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సంఘం ఆధ్వర్యాన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాదాన్ని విద్యార్థుల్లో చొప్పించేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సాగర్, రామకృష్ణ, గాంధీ, సమీరా, నాగేశ్వరి, శృతి, సుస్మిత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు కృషి



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి చందన

కామేపల్లి: కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేసి కుష్ఠు రహిత సమాజాన్ని సాధిద్దామని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చందన అన్నారు. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో కుష్ఠు వ్యాధి నివారణ, చికిత్సపై అవగాహన కల్పించారు. కామేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్ని మాట్లాడారు. కుష్ఠు వ్యాధి మచ్చలు దేహంలో ఏ ప్రదేశంలోనైనా రావొచ్చని, దానిపై స్పర్శ ఉండదన్నారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున చర్మంపై ఏ మచ్చ కనబడినా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, హెచ్‌ఈఓ దూప్‌సింగ్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏడీఏ

కూసుమంచి: మండలంలోని కూసుమంచి, జక్కేపల్లి, చేగొమ్మ గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మంగళవారం కూసుమంచి ఏడీఏ విజయచంద్ర తనిఖీ చేశారు. వ్యవసాయశాఖ నూతనంగా ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టం యాప్ ద్వారా ఎరువుల స్టాక్ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎరువుల డీలర్లందరూ పీఓఎస్ మిషన్‌తో మాత్రమే విక్రయాలు చేపట్టాలని, ఎరువుల స్టాక్ వివరాలను డీఓ నంబర్‌తో రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఇక నుంచి ప్రతీ వారం ఏడీఏ 10 దుకాణాలు, ఏఓ 10 దుకాణాలను తనిఖీ చేయనున్నామని, డీలర్లు నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వాణి పాల్గొన్నారు.



జక్కేపల్లిలో తనిఖీ చేస్తున్న ఏడీఏ విజయచంద్ర

నిరంతర పర్యవేక్షణ ఉండాలి..



అవగాహన కల్పిస్తున్న అధికారులు

రఘునాథపాలెం: ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీల పాలన, పర్యవేక్షణ పక్కాగా ఉండాలని డీఎల్‌పీఓ పుల్లారావు, ఎంపీడీఓ రామకృష్ణలు పేర్కొన్నారు. బుధవారంతో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుండగా.. మంగళవారం మండలంలోని 40 గ్రామ పంచాయతీలకు కేటాయించిన ప్రత్యేక అధికారులతో సర్పంచ్‌లు విధులు, పర్యవేక్షణ చేయాల్సిన అంశాలు తదితర వాటిపై అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన వారు మాట్లాడారు. అభివృద్ధి పనులతో పాటు పన్నుల వసూళ్లు, ఖర్చులు, ఆదాయ వ్యయాలు, తాగునీటి సరఫరా తదితర వాటిపై దృష్టి సారించి కార్యదర్శుల సాయంతో పనులు జరిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విల్సన్‌టెన్నీ, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్ ఐబీ, ఆర్అండ్‌బీ శాఖల డీఈలు, ఏఈలు, వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ సభలను విజయవంతం చేయండి

కూసుమంచి: ఫిబ్రవరి 11,12 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించే టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా, విజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య కోరారు. మంగళవారం నవోదయ విద్యాలయంతో పాటు పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సభలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నర్సింహారావు, రాంకోటి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవేందర్, శంకర్, మండల బాధ్యులు భద్రూ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



నవోదయ ప్రిన్సిపాల్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాయకులు

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి



మోటాపురం గ్రామస్తులతో దయాకర్‌రెడ్డి

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురం గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని గ్రామస్తులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డిని మంగళవారం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన కలిసి వినతి పత్రం అందించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని పక్కా ఇళ్లులేనివారికి ఇవ్వాలని, ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని విన్నవించారు. గ్రామానికి ఏళ్లుగా రహదారి సౌకర్యం లేదని, గతంలో వేసిన సీసీ రోడ్లు పగుళ్లు వచ్చాయని అట్టి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కోడాలి గోవిందరావు, శాఖమూరి రమేశ్, వెన్నపూసల సీతారాములు, గ్రామ కమిటీ నాయకులు బెల్లం శ్రీనివాసరావు, బొల్లినేని వెంకటేశ్వర్లు, రావెళ్ల కృష్ణారావు, బి.హనుమంతరావు, గుడిమళ్ల మధు, సురేశ్, మోహన్, చంటి, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ దంపతులకు సన్మానం



సర్పంచ్ దంపతులను సన్మానిస్తున్న పంచాయతీ పాలకవర్గం

ఖమ్మంరూరల్: సర్పంచ్‌ల పదవీకాలం ఈనెల 31తో ముగియనున్న నేపథ్యాన మండలంలోని ఆరెంపుల గ్రామ పంచాయతీ సర్పంచ్ చింతమళ్ల పద్మ- రవికుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. మంగళవారం కార్యదర్శి శివ ఆధ్వర్యాన పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధి చేశామని, తనకు తోడ్పాటునందించిన పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండి సతీశ్, వల్లూరి పట్టాభి, కోఆప్షన్ సభ్యుడు దావూద్, వల్లూరి వెంకటరెడ్డి, ఎం.వీరారెడ్డి, మోహన్‌రావు, కొత్తమల్లికార్జున్, బండి సత్యదేవ్, సీహెచ్.నారాయణ, వార్డు సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటపాడు సర్పంచ్‌కు..



సర్పంచ్‌ను సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

రఘునాథపాలెం: మండలంలోని కోటపాడు గ్రామ సర్పంచ్ బాతుల రమణ ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం కోటపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామ బాతుల నాగయ్య జ్ఞాపకార్థం పాఠశాలకు తమ సొంత ఖర్చులతో గేటును ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాతుల సుధాకర్, పంచాయతీ సెక్రటరీ మునవర్ పాషా, పాఠశాల హెచ్‌ఎం నఫీజ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వామిత్ర చౌహాన్‌కు..

ఖమ్మంరూరల్: ప్రకృతి హరిత దీక్ష, పర్యావరణ పరిరక్షణ విభాగంలో ప్రతిభ కనబర్చిన కొత్తగూడెంకు చెందిన చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మంగళవారం తన ఇంటికి పిలిపించి చిన్నారితో పాటు మొక్కల రాజశేఖర్‌ను కూడా సన్మానించారు.

ముగిసిన జాతీయ సదస్సు

ఖమ్మం సహకారనగర్: ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సదస్సు మంగళవారంతో ముగిసింది. 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్ సైన్స్ రీసెర్చ్'అంశంపై రెండు రోజుల పాటు ఈ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు సమావేశంలో అమెరికా నుంచి సీనియర్ పరిశోధకులు డాక్టర్ పులి వెంకట శ్రీనివాస్, కాకినాడ జేఎన్‌టీయూ ప్రొఫెసర్ సీహెచ్.చంద్రశేఖర్, రెడ్డిమాసు శ్రీనివాసులు మాట్లాడగా.. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పద్మావతి, కన్వీనర్ డాక్టర్ ఆర్.ప్రవీణ్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రాకేష్, డాక్టర్ బి.దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన టీఆర్‌ఎస్‌కేవీ బాధ్యులు



హైదరాబాద్‌కు బయలుదేరిన సంఘ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం బీఆర్‌ఎస్ అనుబంధ తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం(టీఆర్‌ఎస్‌కేవీ)తోనే సాధ్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ ఉపేందర్, యు.శ్రీనివాస్‌లు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సంఘ రాష్ట్ర స్థాయి సమావేశానికి జిల్లా నుంచి నాయకులు తరలివెళ్లిన సందర్భంగా వారు మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణను చర్చించేందుకు హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈమేరకు కార్మికుల ప్రమోషన్లు, బదిలీల విషయమై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్‌కె.షరీఫ్ మియా, నాయకులు రమేశ్, నాగేశ్వరరావు, తిరుపతిరావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ శ్యాంసన్

ఖమ్మంరూరల్: ఈ నెల 4న మండలంలోని జలగంనగర్ ఉన్నత పాఠశాలలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మంగళవారం ఎంఈఓ శ్యాంసన్ ఆవిష్కరించారు. అనంతరం యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి.మహేశ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం సంఘం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎన్.శైలజ, ప్రసాద్‌రావు, బి.పర్మామీరా, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ పోస్టర్లు ..

ఖమ్మంరూరల్: కరుణగిరిలో నిర్వహించనున్న పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి మంగళవారం కరుణగిరిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి యాంత్రిక జీవితంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశాలు

కామేపల్లి/తిరుమలాయపాలెం: కామేపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో నేడు(బుధవారం) సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీఓలు విజయభాస్కర్‌రెడ్డి, చుంచు శ్రీనివాసరావు ఒక మంగళవారం ప్రకటనలో తెలిపారు. కామేపల్లిలో ఎంపీపీ బానోత్ సునీత అధ్యక్షతన మధ్యాహ్నం 2.30 గంటలకు, తిరుమలాయపాలెంలో ఎంపీపీ బోడ మంగీలాల్ అధ్యక్షతన ఆయా మండలాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

కుష్ఠు నిర్మూలపై అవగాహన

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం పీహెచ్‌సీలో మంగళవారం కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీఎంఓ యర్రా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. చర్మంపై మొద్దుబారిన మచ్చలు కనబడితే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. మండలంలో ఇప్పటివరకు 8 కుష్ఠు కేసులు ఉన్నాయని వారికి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రామారావు, కృపాఉషశ్రీ, నాగేశ్వరరావు, సూరజ్‌కిరణ్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పండ్లు, రొట్టెలు పంపిణీ



పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ బాధ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన మంగళవారం గుట్టలబజార్‌లోని కన్యకపరమేశ్వరి ఆలయం వద్ద భిక్షాటన చేస్తున్న వారికి ట్రస్ట్ చైర్మన్ భోజనంతో పాటు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా అనాథలు, వికలాంగులకు సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు కుక్కల ప్రవళిక, కాటికాపరి జాంబవంతుడు సొసైటీ సభ్యులు పందివేణు, కె.సైదులు, పడిశాల వీరస్వామి, కె.కాశయ్య, గట్టికొండ చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

'అన్నం' ఆధ్వర్యాన అంత్యక్రియలు

ఖమ్మం వైద్యవిభాగం: ఇటీవల నర్తకి థియేటర్ ప్రాంతంలో రైలు ఢీకొని గాయపడిన ఓ గుర్తుతెలియని యువకుడు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించగా.. మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు ఎవ్వరూ రాకపోవడంతో అన్నం ఫౌండేషన్‌కు సమాచారం ఇవ్వగా వారు రైల్వే పోలీసులు, ఆస్పత్రి సిబ్బంది సమక్షంలో మంగళవారం బల్లేపల్లి వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వినతి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ సలాం అన్నారు. మంగళవారం ఈమేరకు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సైదులుకు సీపీఐ నేతలు వినతిపత్రం అందజేశారు. నగరంలో విష జ్వరబాధితులు పెరుగున్న నేపథ్యాన ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాలు లేక ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని, విష జ్వరాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాంబశివరెడ్డి, నూనె శశిధర్, భూక్య రవిందర్, ఎస్‌కె.చాంద్, జ్వాలా నరసింహారావు, శేఖర్, దుర్గారావు, కరీం తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు